Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 147 | Wednesday : 21.05.2025 | Price : 3/- | Pages : 4

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :147 | బుధవారం : 21.05.2025 | వెల : 3 | పేజీలు : 4



WANTED

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను బట్టి ప్రాధాన్యత ఇవ్వబడును

సంప్రదించండి సెల్ : 9440815774


# రేషన్ స్థానంలో నగదు బదిలీ

- ఏపీఐఐసీకి 615 ఎకరాల కేటాయింపు.. ఏపీ కేబినెట్ నిర్ణయం
- సౌర విద్యుత్, పవన విద్యుత్ ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదం
- త్వరలోనే విద్యుత్ ఇంధన వనరుల కేంద్రంగా మారనున్న అనంతపురం
- డైకిన్ ఏసీ తయారీ సంస్థకు శ్రీసిటీలో విస్తరణకు అనుమతి
- అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీని ఏలూరు వద్ద ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయం
- మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చ
- బియ్యం ఇచ్చే రోజు తప్ప రేషన్ వాహనాల వల్ల ఉపయోగం లేదు
- వికలాంగులు, వృద్ధులకు ఇళ్ల వద్దే రేషన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి
- మిగిలిన వారికి రేషన్ దుకాణాల ద్వారానే ఇకపై బియ్యం పంపిణీ
- పలు చోట్ల ఛైర్మన్, ఉప ఛైర్మన్ ఎన్నిక వాయిదా సరికాదు



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి:**

ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశం ముగిసింది. సమావేశంలో తీసుకున్న పలు కీలక నిర్ణయాలను సమాచార శాఖమంత్రి కొలుసు పార్థ సారథి మీడియాకు వివరించారు. విశాఖ డిప్యూటీ మేయర్‌తో పాటు పలు చోట్ల ఛైర్మన్, ఉప ఛైర్మన్ ఎన్నిక వాయిదా సరికాదని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఇన్‌ఛార్జి మంత్రులు ఇలాంటివి జరగకుండా బాధ్యత తీసుకోవాలని సూచించారు. మంత్రివర్గ సమావేశం అనంతరం తాజా రాజకీయ అంశాలపై మంత్రులతో చంద్రబాబు చర్చించారు. బియ్యం ఇచ్చే రోజు తప్ప రేషన్ వాహనాల వల్ల ఉపయోగం లేదని మంత్రులు అభిప్రాయపడ్డారు. వికలాంగులు, వృద్ధులకు ఇళ్ల వద్దే రేషన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. మిగిలిన వారికి రేషన్ దుకాణాల ద్వారానే ఇకపై బియ్యం పంపిణీ చేయాలని ఆదేశించారు. వాహనాల ద్వారా రేషన్ సరఫరా వల్ల స్మగ్లింగ్‌కు అవకాశం ఇస్తూ పథకం దుర్వినియోగం జరుగుతోందని అభిప్రాయం వ్యక్తం చేశారు. దుకాణంలో ఎప్పుడు కావాలంటే అప్పుడు - మిగతా3లో



# జూన్ 5లోగా విచారణకు రండి

- కేసీఆర్ కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు
- ఇప్పటివరకూ 7 పర్యాయాలు కమిషన్ గడువును రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది
- సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ పీసీ ఘోష్ చైర్మన్‌గా 2024 మార్చిలో కమిషన్ ఏర్పాటైంది.

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు జారీ చేసింది. కాళేశ్వరంపై విచారణ కమిషన్ జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ కేసీఆర్‌తో పాటు మాజీ మంత్రి హరీష్ రావు, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌లకు నోటీసులు ఇచ్చింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం సమయంలో, బీఆర్ఎస్ పాలన సమయంలో కేసీఆర్ సీఎం కాగా, నీటిపారుదలశాఖా మంత్రిగా హరీష్ రావు, ఆర్థికశాఖ మంత్రిగా ఈటల రాజేందర్ పనిచేశారు. 15 రోజుల్లో విచారణకు హాజరు కావాలని నోటీసులలో కమిషన్ పేర్కొంది. జూన్ 5వ తేదీలోగా విచారణకు - మిగతా3లో

# ఆర్మీ చీఫ్ ఆసిం మునీర్‌కు ప్రమోషన్



- పాకిస్థాన్‌లో కీలక పరిణామం..
- పాక్ ఆర్మీ చీఫ్ జనరల్ ఆసిం మునీర్‌కు పదోన్నతి
- ఫీల్డ్ మార్షల్‌గా ప్రమోషన్ ఇచ్చిన పాక్ ప్రభుత్వం
- దేశంలోనే అత్యున్నత సైనిక హోదాగా గుర్తింపు
- ప్రధాని షెహబాజ్ షరీఫ్ కేబినెట్ సమావేశంలో ఆమోదం
- భారత్-పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ పరిణామం

# విచారణను ఆ మూడు అంశాలకే పరిమితం చేయాలి

- సుప్రీంకోర్టులో వక్ఫ్ చట్టంపై విచారణ
- మధ్యంతర ఉత్తర్వులపై కేంద్రం కీలక సూచన
- వక్ఫ్ చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంలో విచారణ
- మధ్యంతర ఉత్తర్వులు మూడు అంశాలకే పరిమితం చేయాలని కోరిన కేంద్రం
- కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు
- కేంద్రం వాదనను వ్యతిరేకించిన పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కపిల్ సిబల్, మనుసింఘ్వీ



### అరెస్ట్ చేస్తారా, భయపడతామా

# ఒక్కొక్కరికీ సినిమా చూపిస్తాం

## - తేల్చి చెప్పిన జగన్..!!



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, తాడేపల్లి**

మాజీ ముఖ్యమంత్రి జగన్ సంచలన వ్యాఖ్యలు చేసారు. లిక్కర్ కేసులో జగన్ అరెస్ట్ అవుతారని పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. ఇప్పటికే ఈ కేసులో పలువురు వైసీపీ ముఖ్యులతో సహా జగన్ వద్ద కీలక వ్యక్తులను అరెస్ట్ చేసారు. దీని పైన స్పందించిన జగన్ రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోందని మండిపడ్డారు. కేసులు.. జైళ్లకు భయపడేది లేదన్నారు. తెగువ, ధైర్యం ఉంటేనే రాజకీయాలు చేయగలమని చెప్పుకొచ్చారు. చంద్రబాబు చేస్తున్న రాజకీయాలు అలా ఉన్నాయని ఫైర్ అయ్యారు. చంద్రబాబు నేడు నాడుతున్న విత్తనాలు.. రేపు వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్కొక్కరికీ సినిమా చూపించేందుకు కారణమవుతాయని జగన్ హెచ్చరించారు. స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో జగన్ సమావేశమయ్యారు. ఈ సమయంలో అరెస్టుల అంశ పైన స్పందించారు. స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో ప్రజాస్వామ్యం ఖూనీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. సంఖ్యాబలం లేకపోయినా నర్సరావుపేట, కారంపూడిలో గెలుచుకున్నామని ప్రకటించుకున్నారని గుర్తు చేసారు. రాప్తాడులో రామగిరి ఉప ఎన్నికలో అక్రమాలకు అంతే లేదని వ్యాఖ్యానించారు. పది శాతం మంది ప్రజలు చంద్రబాబు ఏదో చేస్తారని నమ్మారని.. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఫుట్ బాల్‌లా ఎగిరి తంతారన్నారు. ఆరోగ్యశ్రీని పూర్తిగా నిర్వీర్యం చేసారని జగన్ మండిపడ్డారు. ఏ పంటకు కనీస మద్దతు ధర రావటం లేదన్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన అమలు చేస్తున్నారని జగన్ ఆగ్రహం వ్యక్తం చేసారు.

- మిగతా3లో



## ప్రావిన్స్ దశాబ్దాలుగా ఆర్థిక, రాజకీయ దోపిడీకి గురవుతోంది

- బలోచిస్థాన్'పై సీఎం హిమంత బిశ్వశర్మ కీలక వ్యాఖ్యలు..
- 'బలోచిస్థాన్ ప్రావిన్స్‌లో భారీగా ఖనిజ సంపద ఉన్నప్పటికీ నిర్లక్ష్యానికి గురవుతోంది.
- దశాబ్దాల తరబడి ఆ ప్రాంతంలో ఆర్థిక, రాజకీయ దోపిడీ ఎక్కువైంది.

# అన్యమతస్తులను బదిలీ

## టీటీడీపాలక మండలి కీలక నిర్ణయాలు..!!



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, తిరుమల**

టీటీడీ పాలక మండలి సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేసారు. స్విమ్స్ ఆస్పత్రిలో ఖాళీలను భర్తీ చేయటంతో పాటుగా టీటీడీ ఉద్యోగుల పదోన్నతుల పైనా చర్చ చేసారు. టీటీడీలో పని చేస్తున్న అన్యమతస్థుల బదిలీలు..వీర్ఎస్ దిశగా కసరత్తు చేయాలని డిసైడ్ అయ్యారు. ఒంటిమిట్ట ఆలయంలో నిత్యాన్నదానం ప్రారంభించనున్నారు. ఇక, తిరుమలలో యాంటీ డ్రోన్ టెక్నాలజీ వినియోగించాలని డిసైడ్ అయ్యారు.

**తిరుమలలో పచ్చదనం**

టీటీడీ బోర్డు సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఈవో శ్యామల రావు వెల్లడించారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు తిరుమల కొండల్లో ఉన్న పచ్చదనాన్నిఅటవీశాఖ ద్వారా 68.14 శాతం నుండి 80 శాతానికి పెంచేందుకు నిర్ణయించారు. ప్రభుత్వ ఆమోదం వచ్చాక దశలవారీగా 2025-26 సంవత్సరంలో రూ. 1.74కోట్లు, 2026-27 సంవత్సరంలో రూ. 1.13కోట్లు, 2027 -28 సంవత్సరానికి రూ. 1.13కోట్లు ప్రభుత్వ అటవీశాఖకు విడుదల చేసేందుకు బోర్డు నిర్ణయం తీసుకుంది. తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం, - మిగతా3లో

# తెలుగు తమ్ముళ్లూ...
# ఐక్యతను చాటి చెబుదాం...

### మినీ మహానాడును విజయ వంతం చేద్దాం..
### టిడిపి శ్రేణులకు పిలుపునిచ్చిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ



**చిత్తూరు, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే 20:**
మే 22న చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరుగనున్న మినీ మహానాడు సన్నాహక సమావేశాన్ని విజయ వంతం చేసి,తెలుగు తమ్ముళ్లూ తమ ఐక్యతను చాటి చెబుదాం మంటూ మంగళవారం ఓ ప్రకటనలో టీడీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు,ఈ నెల 27, 28,29 తేదీలలో కడప వేదికగా జరుగనున్న మహానాడు నేపథ్యంలో దీనికి సన్నాహకంగా. చిత్తూరు జిల్లాపార్లమెంటు కమిటీ నేతృత్వంలో జరిగే మినీ మహానాడుకు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు హాజరుకానున్నారు. ఈ క్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలను ఏకతాటిపైకి తెచ్చి మినీ మహానాడును జయప్రదం చేయాలనే ధ్యేయంతో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ముందుకు సాగుతున్నారు. పార్టీ అధిష్టానం పిలుపు మేరకు చిత్తూరు పార్లమెంటులో తెలుగు దేశం పార్టీ బలోపే తానికి తన వంతు కృషి చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయానికి అనుగుణంగా పనిచేయడమే తన లక్ష్యమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఉద్ఘాటించారు.

## ముఖ్యమంత్రి పర్యటనను జయప్రదం చేయండి



**కుప్పం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే 20:**
ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు కుప్పం పర్యటనను జయప్రదం పర్యటనను జయప్రదం చేయాలన శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ ఆలయ కమిటీ చైర్మన్ రవిచంద్రబాబు మంగళవారం కోరారు. కుప్పం పట్టణం లో ఆయన మాట్లాడుతూ, శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ జాతర అంగరంగ వైభవంగా జరుగుతుందని. జాతరలో భాగంగా బుధ వారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పి స్తారని తెలియజేశారు. సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేశామని. ఆయన తెలియజేశారు.

## జాతరలో మితిమీరి పోతున్న హిజ్రాల ఆగడాలు





**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 20:**
కుప్పం పట్టణంలోని శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ జాతరలో హిజ్రాలు రెచ్చిపోతున్నారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తుల నుంచి బలవంతంగా డబ్బులు భారీగా వసూళ్లు చేస్తున్నారు. కుటుంబ సభ్యులతో వచ్చేవారిని టార్గెట్ చేస్తూ అసభ్యకరంగా మాట్లాడుతూ ప్రవర్తిస్తున్నారు. దీంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు భక్తాదులు కోరుతున్నారు.

### అమ్మవారి శిరస్సు కొత్తపేటలోకి వెళ్ళటానికి
## మట్టి వేసి తాత్కాలిక రోడ్డు ఏర్పాటు



**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే20:**
శ్రీప్రసన్న తిరుపతి గంగమ్మ జాతర సందర్భంగా అమ్మవారి శిరస్సు కొత్తపేటలోకి వెళ్ళటానికి ఇబ్బందిగా ఉన్న పాత రైల్వే గేట్ రైల్వేశాఖ జిఎం అనుమతితో మట్టి వేసి తాత్కాలిక రోడ్డు వేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమాన్నికి సాయివ్యవస్థా పకులు జగదీష్ అనుమతి తీసుకొచ్చారు. వారికి ప్రత్యేక ధన్యవాదములు, కొత్తపేట ప్రజలు, నలుమూల విచ్చేస్తున్న గ్రామ ప్రజల తరపున ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ సెల్వ రాజులు ధన్య వాదములు.కొత్తపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ అప్పు ముఖేష్, సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ వరదరాజులు, 13వ వార్డ్ కౌన్సిలర్ సోము, టీఆర్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మునియప్ప, 15వ వార్డ్ అధ్యక్షులు సుకుమార్, యువనాయకులు రాహుల్ సుజి, 13వ వార్డు అధ్యక్షుడు లోకేష్, యువనాయకుడు అంజికి ప్రత్యేక ధన్య వాదములు. తెలియజేశారు.

### జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన సందర్భంగా
## భారీ చిత్రలేఖనంతో చిత్రించి తన అభిమానాన్ని చాటుకున్న వీరాభిమాని



**శాంతీపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే20:**
మంగళవారం జన్మదిన శుభసందర్భంగా గుండెలలో దాచుకున్న తన అభిమానాన్ని ఆకాశమంత చాటుకొనేలా తన ఇంటి మిద్దపై కలర్ చాక్పీసులతో 15 అడుగుల భారీ చిత్రలేఖనంతో చిత్రించి తన అభిమానాన్ని చాటుకున్నాడు, రాళ్ళబూదు గూరు చెందిన బి ఎం.సురేష్ కుమార్. స్వతహాగా వారి కుటుంబం ఎన్టీఆర్ వీరా భిమానులు కావడంతో, చిన్నప్ప టినుండి ఎన్టీఆర్ పై అభిమానం పెంచుకున్నారు. సురేష్ కుమార్, తాతకు తగ్గ మనవడిగా జూనియర్ ఎన్టీఆర్ పై కూడా అభిమాభిమానాన్ని పెంచుకున్న ఈయన జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన సందర్భంగా భారీ చిత్రమును తానే స్వయంగా చిత్రీకరించి హృదయం నిండా నిండి ఉన్న అభిమానాన్ని ఆనందంగా అందరితో పంచుకున్నాడు. ఈ చిత్రాన్ని చూసిన అందరూ మెచ్చుకోవడంతోపాటుగా పలువురు ప్రశంసిస్తూ వీరాభిమానిగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో శివ రాయల్, సంపత్, వాజిద్, వాసు, సుల్తాన్, తారక్‌కుమార్, సుబ్రహ్మణ్యం, నాగ, జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

### శ్రీప్రసన్న తిరుపతి గంగమ్మ శిరస్సు తొలగింపు
# అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం





**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 20:**
శ్రీప్రసన్న తిరుపతి గంగమ్మ శిరస్సు తెర తొలగింపు కుప్పంపట్టణంలో వెలసిన ప్రసన్న తిరు పతి గంగమ్మ జాతరకు భక్తులు పోటెత్తారు. జాతరలో ముఖ్యమైన అమ్మవారి శిరస్సు తెరను మంగళవారం ఉదయం తొలగించారు. కుప్పం పట్టణంలోని చెరువుకట్ట వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలునిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, బి.ఎం.కే రవిచంద్ర, రాజ్ కుమార్, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ నరేష్,కూటమి సభ్యులు, ఆలయపూజార్ల బృందం,పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అమ్మ వారి శిరస్సు ఊరేగింపులో పాల్గొనేం దుకు, కుప్పంనియోజకవర్గపరిసర ప్రాంతాల తోపాటు కర్ణాటక, తమిళనాడు నుంచి వేలాది మంది భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. భక్తుల రాకతో కుప్పం పట్టణం జనసంద్రాన్ని తలపించింది. పురవీధుల్లో ఊరేగింపుకు బయలుదేరారు. గంగమ్మఅమ్మవారి దర్శనానికి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. అమ్మవారికి పూల మాలలు వేసి మొక్కులు తీర్చుకుంటు న్నారు. పోలీసులు భారీ బందోబస్తు నడుమ అమ్మవారి ఊరేగింపు కొనసాగుతోంది.

# నాగలాపురం – చిన్న పాండూరు రోడ్డు నిర్మాణం చేపట్టండి



**వరదయ్యపాలెం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 20:**
జిల్లాకలెక్టర్ వెంకటేశ్వర్లును కోరిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం.సత్యవేడు సి హెచ్ సి లో వైద్యుల కొరత తీర్చాలని డి.సి.హెచ్.ఓకు వినతి,రెవిన్యూ సమస్యలు పరిష్కరించాలని జేసీ, డీఆర్ ఓ కు విజ్ఞప్తి.పెండింగ్ రోడ్లు పూర్తి చేయా లని ఆర్ అండ్ బి ఈఈ ని కోరిన ఎమ్మెల్యే నియోజకవర్గ సమస్యలు పరి ష్కారం కోరుతూ అధికారుల వెంటపడ్డ ఎమ్మెల్యే చిరకాలంగా పెండింగ్ లో ఉన్న నాగలాపురం – చిన్నపాండూరు రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కలెక్టర్ వెంకటేశ్వర్లు కు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఉదయం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తిరుపతి లోని జిల్లా కలెక్టర్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారుల వెంటపడి సత్యవేడు నియోజకవర్గ సమస్యల పరిష్కరించా లని కోరారు.నాగలాపురం – చిన్నపాండూ రు రోడ్డు పెద్ద పెద్ద గుంతలతో అద్వాన స్థితికి చేరుకుందని, ఈ రోడ్డు ను ఆను కొని ఉన్న దాదాపు 50 గ్రామాల ప్రజలు నిత్యం రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే, కలెక్టర్ కు వివరించారు.అక్కడ నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, డిఆర్ఓ నరసింహులు ఛాంబర్ లకు వెళ్లి నియోజ కవర్గంలోని రెవెన్యూ సమస్యలనుపరిష్క రించాలని ఎమ్మెల్యే కోరారు.అనంతరం జిల్లా సి హెచ్ ఓ ను కలుసుకొని సత్య వేడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో వైద్యుల కొరతను తీర్చాలని, అయితే ఉన్న వైద్యులను బదిలీ చేయడం ఏంటని ఎమ్మెల్యే ప్రశ్నించారు.సత్యవేడుతో పాటు నియోజకవర్గంలోని అన్ని మండలాల లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులకు సరిపడా వైద్యులను తక్షణం నియమించాలని డి సి హెచ్ ఓ ను ఎమ్మెల్యే కోరారు. అక్కడ నుండి జిల్లా రోడ్లు భవనాల శాఖ కార్యాల యానికి చేరుకొని ఈఈ మధుసూదన్ ను కలిసి సత్యవేడు నియోజకవర్గంలో ఆర్ అండ్ బి శాఖకు చెందిన పెండింగ్ రోడ్లు, వంతెనలు నిర్మించాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు.ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ నాగలాపురం – చిన్న పాండూరు రోడ్డు,దాసుకుప్పం బైపా స్ రోడ్డు, బి.ఎన్ కండ్రిగ – సూల్లూరు పేట రోడ్డు, వినోభా నగర్ రోడ్డు తో పాటు మరి న్ని రోడ్లు, వంతెనల నిర్మాణాలు నియోజ కవర్గంలో పెండింగ్ లో ఉందని ఈ ఈ కి వివరించారు.పై రోడ్లు, వంతెనలన్నీఅధ్వా న స్థితికి చేరుకుందని,ఈ సమస్యను ఇప్పటికే రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయాలని కోరినట్లు ఎమ్మెల్యే చెప్పారు. రోడ్లు అధ్వానంగా ఉండడం వల్ల ప్రజలు ప్రయాణించడానికి నిత్యం తీవ్ర ఇబ్బందు లు పడుతున్నారన్నారు.స్పందించి పెండింగ్ రోడ్లన్నీ పనులుచేపట్టి పూర్తి చేసి,ప్రజలనుఆదుకోవాలని ఎమ్మెల్యే కోరారు.అలాగే వి.ఆర్ కండ్రిగ – టీ పీ కోట రోడ్డు ను ప్రభుత్వం మంజూరు చేసిందని, త్వరగా పనులు ప్రారంభించి పూర్తిచేయాలని ఎమ్మెల్యే కోరారు.తన వినతులకు జిల్లా కలెక్టర్ సహా అన్నీ శాఖలకు చెందిన అధికారులు సానుకూలంగా స్పందించి నట్లు ఎమ్మెల్యే ఆదిమూలం తెలిపారు.

### ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పెండింగ్ జీతాలు చెల్లించేందుకు
## రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ రూ.5.20 కోట్లు మంజూరు
### వీసీ ఆచార్య ఎం.దొరస్వామి



**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే20:**
కుప్పంనియోజకవర్గం గుడిపల్లి మండలంలోని ద్రావిడ విశ్వావిద్యాలయం ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల పెండింగ్ జీతాలు చెల్లించేందుకు రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ రూ. 5.20 కోట్లు మంజూరు చేసినట్లు వీసీ ఆచార్య ఎం.దొరస్వామి, రిజిస్ట్రార్ ఆచార్య వి.కిరణ్ కుమార్‌లు తెలిపారు. గత సంవత్సర కాలంగా పెండింగ్‌లో ఉన్న జీతాలను చెల్లించేందుకు, వర్సిటీ అభివృద్ధికి సంబంధించి అమరావతిలో ఉన్నత విద్యా ప్రిన్సిపల్ సెక్రెటరీ కోన శశిధర్‌ని కమిషనర్ ఆఫ్ కళాశాల విద్యాశాఖ డైరెక్టర్ నారాయణ భరత్ గుప్తాని కలిసి నివేదికలను సమర్పించామన్నారు. ఈ నేపథ్యంలో వర్సిటీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పెండింగ్ జీతలకు జీవోను విడుదల చేయడం హర్షనీయమన్నారు. అదేవిధంగా ఈ విద్యాసంవత్సరం నుంచి వర్సిటీలో ఇంజనీరింగ్ కోర్సులను ప్రారంభించెందుకు ప్రణాళికలు సమర్పించామని, దీంతో పాటు వర్సిటీకి చిత్తూరు జిల్లాలో ఉన్న అఫ్లియేటెడ్ కాలేజీలను విశ్వవిద్యాలయానికి మంజూరు చేసే విధంగా చర్చలు జరిపా మన్నారు. వీటిపై కూడా త్వరలోనే చర్యలు ప్రారంభమవుతుందని ఆశాభావంవ్యక్తం చేశారు. థ్యాంక్యూ సియం సార్...ద్రావిడ వర్సిటీ ఔట్ సోర్సింగ్ సిబ్బందికి పెండింగ్ జీతాలు మంజూరు చేయడం, పట్ల వర్సిటీ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శ్రీప్రసన్న తిరుపతి గంగమ్మ దర్శనానికి విచేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## సత్యవేడు రెగ్యులర్ తహసిల్దారుగా రాజశేఖర్



**సత్యవేడు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 20:**
తిరుపతిజిల్లా సత్యవేడు రెగ్యులర్ తహసిల్దార్‌గా రాజశేఖర్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లాకలెక్టర్ వెంకటేశ్వర్ ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ప్రస్తుతం రాజశేఖర్ వరదయ్యపాలెం తాసిల్దారుగా పని చేస్తున్నారు.ఈ నేపథ్యం లో ఇక్కడ తహసిల్దార్గా పనిచేస్తున్న టీవీ సుబ్రహ్మణ్యం డిప్యూటేషన్‌పై బదిలీ కావడం జరిగింది. దీంతో వరదయ్యపాలెం తహసిల్దార్‌గా పని చేస్తున్న రాజశేఖర్కు ఇన్చార్జి బాధ్యతలను అప్పగించారు. అయితే వరదయ్యపాలెం, సత్యవేడు మండలాల్లో రెవిన్యూ సంబంధించిన సమస్యలను చూడడానికి పనిభారం అధికమయ్యాయి. ఈ క్రమంలో సత్యవేడు రెగ్యులర్ తాసిల్దారుగా రాజశేఖర్ నియమితులయ్యారు. కాగా వరద య్యపాలెం నూతన తాసిల్దార్గా సుదీర్‌ను నియమించినట్లు సమాచారం.

## వరదయ్యపాలెంకు వీడనున్న మురుగు సమస్య
### ప్రజలకు తీరనున్న డ్రైనేజీ కష్టాలు
### పలించిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చొరవ..



**వరదయ్యపాలెం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 20**
వరదయ్యపాలెంలో డ్రైనేజీకాలువ నిర్మాణానికి రూ.39 లక్షలు తుడానిధులు కూటమి ప్రభుత్వంలో అబివృద్ధి పనులకు నిధులు వరద. దశాబ్దాల కాలంగా మండల కేంద్రంలో డ్రైనేజీలు లేకపోవడంతో ప్రజలు మురుగు సమస్యతో అవస్తలు పడుతున్నారు. ఇళ్లలోని మురుగు నీరు రహదారుల్లో ప్రవహిస్తూ ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిందే. ఇక వర్షం వస్తే చాలు. రహదారులు మురికి మడుగులుగా మురికి కుపాలుగా మారి రాకపోకలకు నిత్యం నరక ప్రాయంగా ఉంది. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం. ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఈ సమస్యని పలుమార్లు తుడా చైర్మెన్, వైస్ చైర్మన్ దృష్టికి విన్నవించారు. ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చొరవ కృషి ఫలితంగా వరదయ్యపాలెంలో డ్రైనేజీ కాలువ నిర్మాణానికి రూ.39 లక్షలు నిధులు మంజూరు అయింది. దీంతో మంగళవారం తుడా డీఈ నరేశ్ బాబు, ఏఈ మురళి మోహన్‌లు వరదయ్యపాలెంలో పర్యటించి డ్రైనేజీ కాలువ నిర్మాణానికి రహదారి పక్కనే స్థలం పరిశీలన చేశారు. దాదాపు పట్టణం నుంచి గోవర్ధన పురం మారేడు కాలువలో అనుసంధానం వరకు కాలువ నిర్మాణానికి అంచనా వ్యయంను రూపొందించి నిర్మాణం ఏర్పాట్లను ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నారు. దీంతోఎంతోకాలంగా ప్రజలు ఎదురు చూస్తున్న డ్రైనైజీ కాలువలకు గ్రహణం వీడిందనీ, మురుగు కాలువలతో మురుగు కష్టాల నుంచి విముక్తి కలిగిందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పల్లెల ప్రగతి ఈ మాట విని.. చూసి అయిదేళ్లు అయింది. గత వైసీపీ హయాంలో జగన్ పాలనలో అబివృద్ధి అనే విషయాన్ని ప్రజలు మరచి పోయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రజలు పల్లె ప్రగతి రాష్ట్ర అబివృద్ధి కోసం కూటమి ప్రభుత్వంకు పట్టం కట్టడంతో... ఏడాదిలో గ్రామాల్లో అబివృద్ధి పనులు జోరందుకుంటోంది.

## కిషోర్ బాలికలకు అవగాహన సదస్సు



**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 20:**
శ్రీకాళహస్తి రామానుజుపల్లి అంగన్వాడీ కేంద్రంలో స్త్రీ శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కిషోర్ బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ మంజుల మాట్లాడుతూ విద్య యొక్క ప్రాముఖ్యత సంపూర్ణ ఆరోగ్యం పోషకా హారం సమాజంలో మారుతున్న కాలానుగుణంగా బాలికలు తమ నైపుణ్యాన్ని పెంపొందించు కోవాలని కోరారు. మహిళా సంరక్షణ కార్యదర్శి గీతామాధురి మాట్లాడుతూ బాల్య వివాహాలు మానవ అక్రమ రవాణా బాల్య వివాహాల నిషేధ చట్టం సైబర్ నేరాలు ఆన్లైన్ మోసాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ సిబ్బంది రామచంద్రయ్య, అంగనవాడి టీచర్ శారద, కిషోర్, బాలికలు పాల్గొన్నారు.

# ఒక్కొక్కరికీ సినిమా చూపిస్తాం- తేల్చి చెప్పిన జగన్..!!

-మొదటిపేజీ తరువాయి

**అక్రమ అరెస్టులు**

చరిత్రలో ఎన్నడూ లేని విధంగా తప్పుడు కేసులు.. వాంగ్మూలాలతో వేధిస్తున్నారని జగన్ పేర్కొన్నారు. వైసీపీలో చురుగ్గా ఉన్న కార్యకర్తలను టార్గెట్ చేసి వేధిస్తున్నారని మండిపడ్డారు. ప్రతీ కార్యకర్త కష్టాన్ని చూస్తున్నానని.. వారికి మద్దతుగా నిలుస్తానని హామీ ఇచ్చారు. అయిదేళ్ల పాలలో కోవిడ్ కారణంగా అనుకున్నంత మేర సరిగ్గా చేయలేకపోయామని వివరించారు. అన్యాయం చేయాలనుకుంటే చేయమనండి.. కొట్టాలనుకుంటే కొట్టమనండి.. కానీ, అన్యాయాలు చేసిన ప్రతీ ఒక్కరికీ సినిమా చూపిస్తామని జగన్ హెచ్చరించారు. ఎవరు ఎక్కడ ఉన్నా లాక్కొస్తామని జగన్ వార్నింగ్ ఇచ్చారు. చంద్రబాబు ఇప్పుడు నాటుతున్న విత్తనాలు ఈ పరిస్థితిని తీసుకొస్తాయని వ్యాఖ్యానించారు. వంశీతో సహా పలువురిని నెలల తరబడి జైల్లో పెడుతున్నారని సీరియస్ అయ్యారు. దళితుడైన నందిగం సురేశ్ విషయంలోనూ ఇదే రకంగా వ్యవహరిస్తున్నా రని చెప్పుకొచ్చారు.

**వచ్చేది మన ప్రభుత్వమే**

వచ్చేది ఖచ్చితంగా మన ప్రభుత్వమేనని పార్టీ నేతలతో జగన్ ధీమా వ్యక్తం చేసారు. చంద్రబాబు నేడు నాడుతున్న



విష విత్తనాలు రేపు పెరిగి పెద్దదవుతుందనే విషయాన్ని గుర్తు ఉంచుకోవాలని సూచించారు. ఖచ్చితంగా మంచి రోజులు వస్తాయని పార్టీ నేతలకు భరోసా ఇచ్చారు. ఏ ప్రభుత్వం పైన అయినా వ్యతిరేకత రావాలంటే సమయం పడుతుందని.. చంద్రబాబు ప్రభుత్వం పైన అతి తక్కువ సమయంలోనే తీవ్ర వ్యతిరేకత వచ్చిందని జగన్ చెప్పుకొచ్చారు. పోలీసులు వైసీపీ వాళ్లని అరెస్ట్ చేసి.. టీడీపీ వాళ్లను వదిలేస్తున్నారని పేర్కొన్నారు. ఖచ్చితంగా వీటికి సమాధానం చెప్పుకో వాల్సిన పరిస్థితులు వస్తాయని జగన్ హెచ్చరించారు.

# అన్యమతస్తులను బదిలీ
# టీటీడీ పాలక మండలి కీలక నిర్ణయాలు..!!

-మొదటిపేజీ తరువాయి

అమరావతి వేంకటేశ్వర స్వామి ఆలయం, నారాయణవనం కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం, కపిలతీర్థం కపిలేశ్వర స్వామి ఆలయం, నాగాలాపురం వేదనారాయణస్వామి ఆలయం, ఒంటిమిట్ట కోదండరామ స్వామి ఆలయాల అభివృద్ధి కోసం సమగ్ర బృహత్ ప్రణాళిక తయారు చేసేందుకు ఆర్కిటెక్ట్‌ల నుండి సాంకేతిక, ఆర్థిక ప్రతిపాదనలు స్వీకరించాలని నిర్ణయించారు.

**పేర్లు మార్పు**

తిరుమలలోని విశ్రాంత భవనాల పేర్లు మార్పులో మిగిలిన ఇద్దరు దాతలు స్పందించలేదు. దీంతో ఈ విశ్రాంతి గృహాల పేర్లను టీటీడీనే మార్పు చేయాలని నిర్ణయం. ఇండియన్ ఆర్మీకి చెందిన సైనిక్ నివాస్ పేరు విషయంలో వారితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఈవో వెల్ల డించారు. ?తిరుమలలోని బిగ్ క్యాంటీన్లు, జనతా క్యాంటీన్ల లైసెన్సు ఫీజును నిర్ణయించే అంశంపై ఆమోదం. భక్తులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు పేరొందిన సంస్థలకు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. ?ఆకాశగంగ, పాపవినాశనం ప్రాంతాలను భక్తులు విశేష సంఖ్యలో సందర్శిస్తున్న నేపథ్యంలో ఇక్కడ ఆధ్యాత్మిక, పర్యావరణ, మౌలిక సదుపాయాలను మరింత పెంచేందుకు ప్రణాళిక రూపొందించాలని నిర్ణయించారు. ?రాయలసీమకే తలమానికంగా ఉంటూ ఎందరో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న స్విమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కి ఆర్థిక సహాయంగా ఏడాదికి ఇప్పుడు అందిస్తున్న రూ.60కోట్లతో పాటు అదనంగా మరో రూ.71 కోట్లు అందించేందుకు ఆమోదం తెలిపారు.

**సిబ్బంది నియామకం**



స్విమ్స్ మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందకు ప్రస్తుతం ఖాళీగా ఉన్న డాక్టర్లు, నర్సు లు, పారా మెడికల్ సిబ్బంది నియామకం చేపట్టేందుకు నిర్ణయం. అదేవిధంగా 85శాతం నిర్మాణా లు పూర్తి చేసుకున్న భవంతులను (ఆంకాలజీ మరియు పద్మావతి చిన్ని పిల్లల ఆసుపత్రిలతో కలిపి) త్వరలోనే మిగిలిన పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొ చ్చేలా నిర్ణయం. శ్రీవారి వైద్య సేవను కూడా అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయం తీసుకు న్నారు. ?టీటీడీలో పని చేస్తున్న అన్యమతస్తులను బదిలీ చేసేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు, స్వచ్ఛంద పదవీ విరమణకు చర్యలు తీసుకునేందుకు ఆమోదం తెలిపారు. ?తిరుమల ఆలయ భద్రతను దృష్టిలో పెట్టుకుని యాంటీ డ్రోన్ టెక్నాలజీ వాడాలని నిర్ణయించారు. దీనిపై తదుపరి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ?ఒంటిమిట్టలో భక్తులకు అన్నదానం సేవలను మరింత పెంచాలని నిర్ణయం తీసుకున్నారు. అమరావతి ఆలయం అభివృద్ధి కోసం ర చేయాలని నిర్ణయం. ఇందుకు రూ.10 కోట్లు కేటాయింపుకు ఆమోదించారు. ?శ్రీవారి నామావళిని రీమిక్స్ చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించిన డీడీ నెక్ట్స్ లెవల్ చిత్ర బృందం పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

# వివాదాల్లో ఎంపీ రఘునందనరావు

**మెదక్ :** ఇన్నాళ్లపాటు తన వాగ్దాటితో.. ప్రత్యర్థులను ముప్పు తిప్పులు పెట్టే భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు, మెదక్ పార్లమెంటు సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు ఒక్కసారిగా ఇబ్బందుల్లో పడ్డారు. ఓ భూ వివాదాన్ని గులాబీ సోషల్ మీడియా తెరపైకి తీసుకువచ్చింది. వివాదాన్ని గులాబీ పార్టీకి అనుకూలంగా పనిచేసే సోషల్ మీడియా సంస్థ రఘునందన్ రావు ప్రమేయం ఉందన్నట్టుగా భూముల వ్యవహారాన్ని తెరపైకి తీసుకొచ్చింది. భారత రాష్ట్ర సమితికి అనుకూలంగా పనిచేసే ఆ సోషల్ మీడియా ఎక్స్ ఫోజ్ చేసిన వివరాల ప్రకారం.. 84 ఎకరాల భూమిని రఘునందన్ రావు అక్రమంగా కొట్టేసారట. ఆ భూములు మొత్తం కూడా అసైన్డ్ వట. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రఘునందన్ రావు అక్రమంగా ఈ భూములను తన పేరు, మన కుటుంబ సభ్యుల పేరు మీద చేయించుకున్నారట. దుబ్బాక నియోజకవర్గం లోని అక్బర్ పేట్ ? భూమ్ పల్లి మండలం చౌదర్ పల్లి గ్రామంలోని వడ్డెర, దళిత కుటుంబాలకు సంబంధించిన 84 ఎకరాల లావుణి భూమి ఉన్నది. ఇది అసైన్ రకానికి చెందినది. అయితే ఈ భూములను రఘునందన్ రావు కొనుగోలు చేసినట్టు భారత రాష్ట్ర సమితి ఆరోపిస్తోంది. ఆ ఆరోపణలకు తగ్గట్టుగానే.. ఆ పార్టీ సోషల్ మీడియా విభాగం కూడా తెరపైకి కీలకమైన ఆధారాలను తీసుకొచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ భూమిని రఘునందన్ రావు క్లియర్ పట్టా చేయించుకున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. భూభారతిలో అసైన్డ్ భూములు పట్టాగా మార్చుకునే అవకాశం ఉందని.. అందువల్లే రఘునందన్ రావుకాశాన్ని తనకు అనుకూలంగా మార్చుకున్నారని భారత రాష్ట్ర సమితి ఆరోపిస్తోంది. 84 ఎకరాల చుట్టూ రఘునందన్ రావు కంచె వేశారట. అక్కడికి ఎవరూ వెళ్లకుండా బౌన్సర్లతో సెక్యూరిటీ ఏర్పాటు చేశారట.. దీనిపై వట్టెం రామకృష్ణ అనే న్యాయవాది కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో ఈ భూముల బాగోతం బయటికి వచ్చిందని భారత రాష్ట్ర సమితి ఆరోపిస్తోంది?ఈ



వ్యవహారం బయట పెడితే మీడియా సంస్థలకు నోటీసులు పంపిస్తున్నారని.. కేసులు వేసి బెదిరిస్తామని రఘునందన్ రావు భయపెడుతున్నారని భారత రాష్ట్ర సమితి ఆరోపిస్తోంది. ఇక ఇటీవల కేటీఆర్ కూడా పేరు ప్రస్తావించకుండా రఘునందన్ రావు పై ఆరోపణలు చేశారు. భూములు తన పేరు, కుటుంబ సభ్యుల పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఆయన ఆరోపించిన తర్వాత ఇంతవరకు ఆ పార్టీ ఒక్క ఆధారం కూడా బయట పెట్టలేదు. కానీ అనూహ్యంగా రామకృష్ణ అనే న్యాయవాది ఈ వివరాలను బయట పెట్టడంతో.. ఇదేదో తమకృషి వల్లే అన్నట్టుగా భారత రాష్ట్ర సమితి అనుకూల సోషల్ మీడియా విభాగం తెగ ప్రచారం చేసుకుంటున్నది. అంతేకాదు ఆ భూములపై డ్రోన్ ద్వారా తీసిన వీడియోలను సోషల్ మీడియాలో తెగ పోస్ట్ చేస్తున్నది. అయితే 84 ఎకరాల భూమిని రఘునందన్ రావు, ఆయన భార్య మంజుల, కూతురు సింధు పేరు మీద చేయించారని భారత రాష్ట్ర సమితి అనుకూల సోషల్ మీడియా విభాగం ఆరోపిస్తోంది. త్వరలోనే మరిన్ని వివరాలు బయటపెడతామని చెబుతోంది. అయితే రాజకీయ దుగ్ధ తో నేరుగా రఘునందన్ రావు పై ఆరోపణలు చేస్తోంది. అంతేకాదు రఘునందన్ రావు వివరణ లేకుండానే ఏకపక్షంగా ఆరోపణలు చేస్తుంది. అయితే రఘునందన్ రావు మాత్రం లీగల్ నోటీసులు పంపిస్తూ.. సదరు సంస్థలపై పరువు నష్టం దావా వేస్తున్నట్టు చెబుతున్నారు.. చూడాలి మరి ఈ భూముల వ్యవహారం ఏ మలుపు తిరుగుతుందో? అన్నట్టు ఈ భూములను తమ ఇష్టానుసారంగా అమ్మినట్టు అక్కడి రైతులు చెబుతున్నారు.

## పేపర్ బోర్డు పేరుతో రియల్ దందా

**ఖమ్మం :** పరిశ్రమల స్థాపనకు కారు చౌకగా ప్రభుత్వ భూములు పొంది నామమాత్రంగా పరిశ్రమలు స్థాపించినట్టు చేస్తూ ప్రభుత్వ భూము ల్లో అక్రమ వెంచర్లతో స్థిరాస్తి వ్యాపారం జోరుగా సాగుతోంది. భద్రాద్రి కొత్తగూడెం జి ల్లా చుంచుపల్లి మండలం, రామాంజనేయ కాలనీ పరిసర ప్రాంతంలో యదేచ్ఛగా ప్ర భుత్వ భూముల్లో అక్రమ వెంచర్లు గెలుస్తున్నాయి. సర్వే నెంబరు 137/1. 20 కుంటల ప్రభుత్వ భూమి కబ్జా చేసి ఈ భూమికి త ప్పుడు సర్వే నెంబర్ 137/2/ం చూపి ప్రైవే ట్ పట్టా భూమి పేరుతో కాగితాలు సృష్టించారు. 2004 సంవత్సరంలో విజయవాడ కు చెందిన నాగ వెంకట శ్రీలక్ష్మి ఈ భూ మిని కొనుగోలు చేసి, బండా రామిరెడ్డి వద్ద నుండి ఓ అట్టల ఫ్యాక్టరీ నిర్మాణం చేశారు. ఈ ఫ్యాక్టరీ కి ఎలాంటి అనుమతులు లేవని ఆరోపణలు ఉన్నాయి. మరో చోట ఉన్న శ్రీ పద్మాలయ పేపర్ బోరడ్స్ అనే ఫ్యాక్టరీ అ నుమతులను చూపుతూ, ప్రభుత్వానికి చె ల్లించాల్సిన పన్నులకు వేగనామం పెట్టారని ఆరోపణలు వస్తున్నాయి. పద్మాలయ పేపర్ బోరడ్స్ పాల్వంచ మండలం దంతాల బోర గ్రామానికి చెందిన ఒక గిరిజనుడిని బినామీగా నమోదు చేసినట్లు సమాచారం. ఇటీ వల బినామీ గిరిజనుడికి, కర్మాగారం నిర్వహకులకు మనస్పర్థలు వెలబడటంతో విష యం వెలుగు చూసింది. ఒకవైపు అనుమతు లు లేకుండా అట్టాల ఫ్యాక్టరీ నడుపుతూ, మ రోవైపు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి అక్రమ వెంచర్లతో భూదందా సాగుతున్నట్లు తెలుస్తోంది. ఇంత జరుగుతున్న రెవెన్యూ, పంచాయతీ, పరిశ్రమల అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడం తో పెద్ద మొత్తంలో డబ్బులు చేతులు మారినట్లు ఆరోపణలు వస్తున్నాయి. గతంలో ఈ స్థలంపై ఎల్ టి ఆర్ కేసులు నమోదైన ఎటు తెలుస్తోంది. జిల్లా కలెక్టర్ కల్పించుకొని చెంచుపల్లి మండలం ఇండస్ట్రియల్ పార్కు ఏరియాలో జరుగుతున్న భూధందా పై సమగ్ర విచారణ జరిపించి

# రేషన్ స్థానంలో నగదు బదిలీ

-మొదటిపేజీ తరువాయి

రేషన్ తీసుకునే అవకాశం ఉంటుందని మంత్రులు తెలిపారు. రేషన్ స్థానంలో నగదు బదిలీ ప్రవేశ పెడితే ఎలా ఉంటుందనే దానిపై చర్చించారు. పొగాకు రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. అవసరమైతే ప్రభుత్వమే పొగాకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. టెంపుల్ టూరిజంలో భాగంగా శ్రీశైలం అభివృద్ధిపై మంత్రులతో సమాలోచనలు జరిపారు.

**కేబినెట్ నిర్ణయాలు ఇవే..**

సౌర విద్యుత్, పవన విద్యుత్ ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదం. త్వరలోనే విద్యుత్ ఇంధన వనరుల కేంద్రంగా మారనున్న అనంతపురం

వివిధ పర్యాటక ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదం.. టూరిజం పాలసీకి అనుగుణంగానే వీరికి ప్రోత్సాహకాలు

డైకిన్ ఏసీ తయారీ సంస్థకు శ్రీసిటీలో విస్తరణకు అనుమతి

ప్రాజెక్టు వయబిలిటి దృష్టిలో ఉంచుకొని తిరిగి 500 ఎకరాలు కేటాయింపు

అమరావతిలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా న్యాయ విశ్వ విద్యాలయం ఏర్పాటు చేసే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం. 20 శాతం సీట్లు ఏపీ విద్యార్థులకు కేటాయించేలా రిజర్వేషన్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని ఏలూరు వద్ద ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రధాన కేంద్రాన్ని రాజమహేంద్రవరంలో ఏర్పాటు చేసేందుకు కేబినెట్ ఆమోదం 2,260 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ల నియామకం కోసం చేసిన ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం ఏపీ రిజిస్ట్రేషన్ చట్టం 22ఏ నిషేధ జాబితాలోని ఆస్తుల అక్రమ రిజిస్ట్రేషన్ల రద్దుతో పాటు ఫీజు మినహాయింపునకు కేబినెట్ ఆమోదం కడప జిల్లాలో అదానీ గ్రీన్ ఎనర్జీ కి 1000 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ సత్యసాయి జిల్లాలో అదానీ గ్రీన్ ఎనర్జీ 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుకు భూ కేటాయింపు చేసేందుకు ఆమోదం నెల్లూరు జిల్లా ముత్తుకూరులో 615 ఎకరాల భూమి పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు ఏపీఐఐసీకి ఉచితంగా బదలాయించేందుకు అంగీకారం రాజకీయ కక్షతో హత్యకు గురైన తోట చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం చిత్తూరు జిల్లా పలమనేరు రెవెన్యూ డివిజన్ నుంచి కొన్ని మండలాలు అన్నమయ్య జిల్లాలో కలిపేందుకు కేబినెట్ ఆమోదం

అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ప్రాజక్టు కోసం ఐబీఎం, టీసీఎస్‌లతో ఏపీ ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాలకు కేబినెట్ ఆమోదం

రవాణా వాహనాలకు గ్రీన్ ట్యాక్స్ తగ్గించేందుకు ఏపీ మోటారు వాహనాల చట్ట సవరణకు కేబినెట్ ఆమోదం

# జూన్ 5లోగా విచారణకు రండి

-మొదటిపేజీ తరువాయి

హాజరు కావాలని కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ డెడ్‌లైన్ ఇచ్చింది. జూన్ 6న హరీష్ రావు, జూన్ 9న ఈటల రాజేందర్‌లను విచారణకు హాజరు కావాలని నోటీసులలో పేర్కొంది. తెలంగాణ ప్రభుత్వం కాళేశ్వరం విచారణ కమిషన్ గడువును ఇటీవల పొడిగించింది. ఇప్పటివరకూ 7 పర్యాయాలు కమిషన్ గడువును రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ పీసీ ఘోష్ చైర్మన్‌గా 2024 మార్చిలో కమిషన్ ఏర్పాటైంది. కాళేశ్వరం ప్రాజెక్టులలో అవకతవకలు, లోపాలు, నాణ్యత పరమైన ఆరోపణలపై విచారణ జరుగుతోంది. కమిషన్ ఇదివరకే 109 మంది అధికారులు, ఉద్యోగులు, సంబంధిత వ్యక్తులను విచారించి పలు వివరాలు సేకరించింది. ప్రాజెక్టులో కీలకమైన అప్పటి సీఎం కేసీఆర్, అప్పటి మంత్రులు హరీష్ రావు, ఈటలను విచారించి మరిన్ని వివరాలు సేకరించాలని కాళేశ్వరం భావిస్తోంది. ఈ క్రమంలో మంగళవారం నాడు ఈ ముగ్గురికి నోటీసులు జారీ చేసి విచారణకు హాజరు కావాలని నోటీసులలో పేర్కొంది ఎప్పటికప్పుడు అవసరానికి తగ్గట్లుగా ప్రభుత్వం 7 సార్లు కమిషన్ గడువును పొడిగించింది. గత నెలాఖరులో ఒక నెల మాత్రమే గడువు పొడిగించింది. దీనిప్రకారం ఈ నెలాఖరుకు కమిషన్ గడువు పూర్తికావాలి. ఈ నెల 21న లేదా 22న జస్టిస్ పీసీ ఘోష్ తుది నివేదికను ప్రభుత్వానికి అందజేస్తారనే ప్రచారం జరిగింది. అయితే విచారణలో.. సీనియర్ ఇంజినీర్లు, అధికారుల్లో ఎక్కువమంది గత ముఖ్యమంత్రి సమక్షంలో నిర్ణయాలు జరిగాయని, ఆయన ఆదేశాల మేరకే పలు నిర్ణయాలను అమలుచేశామని చెప్పిన నేపథ్యంలో.. వీటిపై కేసీఆర్, హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌ల అభిప్రాయాలను కూడా తెలుసుకోవాలనే నిర్ణయంతో కమిషన్ ఉన్నట్లు సమాచారం.

# నిర్లక్ష్యం అంచున డ్రైవింగ్

-మొదటిపేజీ తరువాయి

తదితర కారణాలతో ఇవి జరుగుతాయి.

**40 శాతం ఇవే ఉంటున్నాయి**

హైదరాబాద్ నగర పరిధిలో నమోదవుతున్న తీవ్ర రోడ్డు ప్రమాదాల్లో సగటున 40 శాతం స్వీయ ప్రమాదాలేనని గతంలో పోలీసులు చేసిన అధ్యయనంలో తేలింది.

ప్రమాదాల్లో క్షతగాత్రులు, మృతుల్లో ఎక్కువ మంది ద్విచక్రవాహనదారులే.

రాత్రిపూట నిద్రమత్తుతో వాహనాలు నడపుతూ అప్రమత్తంగా లేకపోవడం, ఎదురుగా వస్తున్న, రోడ్డు పక్కన ఆగి ఉన్న వాహనాలను గుర్తించలేక వాటిని ఢీకొడుతుంటారు.

సెల్ఫ్ యాక్సిడెంట్ ప్రమాదాల్లో మృతుల సంఖ్య ఎక్కువగా ఉండడానికి కారణం హెల్మెట్ ధరించకపోవడమే.

ఇలా తప్పించుకోవచ్చు..

వాహనాలు నడిపేటప్పుడు ఫోన్‌లో అసలు మాట్లాడకూడదు. కారులో అయితే సీట్‌బెల్టు, బైక్? అయితే హెల్మెట్ తప్పక ధరించాలి.

స్పీడ్ లిమిట్ నిబంధన తప్పనిసరిగా పాటించాలి.

వాహనాల బ్రేకులు, టైర్ల పరిస్థితిని రోజూ తనిఖీ చేసుకోవాలి.

రాత్రిపూట సుదూర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు కచ్చితంగా మార్గమధ్యంలో విరామం తీసుకోవాలి. దీని వల్ల వాహనదారులకు కొంత ఉపశమనం కలుగుతుంది.

ముందువెళ్లే వాహనానికి కనీస దూరం పాటిస్తే ప్రమాదాలు జరగవు.

### 22న కమల ఆంజనేయస్వామి ఆలయంలో
# హనుమజ్జయంతి వేడుకలు

**చౌడేపల్లి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 20:**



స్థానిక కమలాంజనేయ స్వామి ఆలయంలో ఈనెల 22న హనుమాన్ జయంతి వేడుకలు, నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 22న గురువారం ఉదయం 6 గంటలకు స్వామి వారి మూలవిరాట్‌కు విశేష అభిషేకం ఎనిమిది గంటలకు మహా మంగళహారతి తీర్థ ప్రసాదాల వినియోగం సాయంకాలం 6 గంటలకు ధ్వజ స్థంబము నందు ఆకాశ దీపారాధన సాయంకాలం 7:00కు గ్రామోత్సవం ప్రారంభించబడునని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో భక్తాదులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

## కిషోర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 20:** శ్రీకాళహస్తి పలు సేవా సంఘాల ద్వారా వివిధ సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ యుక్త వయసు నుండే తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వజ్రం కిషోర్ కు శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దుశ్శాలువాతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి పట్టణ కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి కిషోర్ క్రమశిక్షణ , నిబద్ధత కలిగిన సీనియర్ క్రియాశీలక నాయకుడు అని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కొనియాడారు. తాను నమ్మిన సిద్ధాంతాన్ని తుచ తప్పకుండా పాటిస్తూ, పార్టీ అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించే వారని తెలిపారు. రాబోయే రోజులలో అటు రాజకీయంగా, ఇటు ఆర్థికంగా అభి వృద్ధి చెందేలా భగవంతుని ఆశీస్సులు కిషోర్‌కు ఉండాలని సుధీర్ అభిలషించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి, కార్యదర్శి డా.జి.దశరధాచారి, గాలి చలపతినాయుడు, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం. ఉమేష్ రావు,సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు రావిళ్ళ మునిరాజా నాయుడు, డి.వి.నారాయణ, దుర్గా ప్రసాద్, కోట. చంద్రశేఖర్, రవీంద్రనాథ్ రెడ్డి, డిల్లీ బాబు, వినయ్, భాస్కర్, కృష్ణమూర్తి, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఓ మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం



**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 20:** శ్రీకాళహస్తి తొట్టంబేడు మండలం పెద్ద కన్నలి పంచాయతీ ఎస్టీ కాలనీ నందు గ్రీన్ పానెల్ వారు సిఎస్ఆర్ ఫండ్స్ కింద ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్‌ను ప్రారంభించిన శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి, ప్రజల విజ్ఞప్తి మేరకు ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేసిన గ్రీన్ ప్యానెల్ వారికి కృతజ్ఞతలు తెలిపిన శ్రీ కాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి, ఇలానే మరిన్ని ప్లాంట్లు ఏర్పాటు చేయాలని కోరిన ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో మండల అధికారులు నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జ్యోతిరావు పూలే విగ్రహా ఆవిష్కరణ





**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 20:** శ్రీకాళహస్తి తొట్టంబేడు మండలంలో పెద్ద కనపర్తి గ్రామం నందు ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో శ్రీకాళహస్తి శాస నసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి, మాజీ మంత్రివర్యులు పరసారత్నం, కోలా ఆనంద్ కలిసి పాల్గొన్నారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లా డుతూ ఈ మహా నృతమైన కార్యక్రమానికి నేను రావడం చాలా సంతోషంగా ఉంది అని మనుషులంతా ఒక్కటే అని కులమత బేధాలు లేకుండా జీవించడమే మన అందరి లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎస్.సి.వి నాయుడు తన యుడు టిడిపి యువ నేత ఎస్.సి.వి దిలీప్, సుదర్శన్ నాయుడు, ఢిల్లీ ప్రతాప్, చందు, కయ్యూరి శివ, పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు బంగారు గొలుసు దొంగలు అరెస్టు

### 152 గ్రాముల ఆరు బంగారు చైన్లు ఒక మోటార్ సైకిల్ స్వాధీనం

**చౌడేపల్లి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 20:** బంగారు గొలుసు కు దొంగతనం చేయు ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి 152 గ్రాముల ఆరు బంగారు చైన్లు ఒక మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నట్లు, పలమనేరు డి.ఎస్.పి ప్రభాకర్ తెలిపారు. స్థానిక పుంగనూరు రూరల్ చౌడేపల్లి సర్కిల్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... గత కొన్ని రోజులుగా సోమల గంగవరం పెద్దమండెం చిన్నమండెం గాలివీడు నిమ్మనపల్లి మండలాల్లో ఒంటరిగా దారిలో వెళ్తున్న మహిళలను టార్గెట్ చేసి బంగారు గొలుసులు దొంగతనం కు పాల్పడుతున్న, నేరస్తులను పట్టుకునే విషయంలో చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చైన్ స్నాచింగ్ నేరస్తులపై దృష్టి పెట్టమని ఆదేశాలు అందాయి, పలమనేరు డిఎస్పి ప్రభాకర్ పర్యవేక్షణలో పుంగనూరు రూరల్ సర్కిల్ చౌడేపల్లి సిఐ రాంభూపాల్ సోమల ఎస్సై శివశంకర పలమనేరు ఐడి పార్టీ ఏఎస్ఐ శ్రీనివాసులు నాయుడు పోలీసులు అల్లావుద్దీన్ శశిధర్ ఎల్లప్ప సోమల సిబ్బంది మంగళవారం ఉదయం రాబడిన సమాచారం. మేరకు అన్నమయ్య జిల్లా పెద్దతిప్ప సముద్రం మండలం రాపూరు వండ్లపల్లి పంచాయతీ డి నారాయణ పల్లికి చెందిన పెద్ద శెట్టి శంకర అదే జిల్లా మదనపల్లి బసినికొండకు చెందిన



ఎస్ హరి లను అరెస్టు చేసి వారి నుంచి 152 గ్రాముల బంగారు ఆభరణాలు ఒక మోటార్ సైకిల్ మొత్తం రూ 10 లక్షలు విలువ చేసే వస్తువులను స్వాధీనపరచుకొని అరెస్టు చేసినట్లు ఆయన వివరించారు. అదేవిధంగా పుంగనూరు కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్కు ఆదేశించినట్లు తెలిపారు. గత మూడు నెలలుగా ఇద్దరు నేరస్తులు మహిళలను టార్గెట్ చేసి వారి మెడలోని బంగారు గొలుసుల దొంగతనానికి పాల్పడుతున్న వారిని పట్టుకోవడంలో చొరవ చూపించిన, పుంగనూరు రూరల్ చౌడేపల్లి సిఐ రాంభూపాల్ ను అభినందిస్తూ సోమల ఎస్సై శివశంకర పలమనేరు ఐడి పార్టీ ఏఎస్ఐ శ్రీనివాసులు నాయుడు, పోలీసులు అల్లావుద్దీన్ శశిధర్ ఎల్లప్ప లకు డిఎస్పి ప్రభాకర్ రివార్డులు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

# సుప్రీంలో టెల్కోలకు చుక్కెదురు

దేశంలోని టెలికాం కంపెనీల (టెల్కో)కు సుప్రీంకోర్టులో మరోసారి చుక్కెదురైంది. తమ సర్దుబాటు స్థూల ఆదాయం (ఏజీఆర్)పై చెల్లించాల్సిన బకాయిల నుంచి మినహాయింపు ఇప్పించాలన్న వొడాఫోన్ ఐడియా, భారతి ఎయిర్‌టెల్, టాటా టెలిసర్వీసెస్ విజ్ఞప్తిని సర్వోన్నత న్యాయ స్థానం తోసిపుచ్చింది. జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం సోమవారం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఏజీఆర్ బకాయిలపై గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును టెల్కోలు పొరపాటుగా అర్థం చేసుకున్నాయని ధర్మాసనం వ్యాఖ్యానించింది. 'ఈ పిటిషన్లు చూస్తుంటే ఆందోళన, ఆశ్చర్యం కలుగుతోంది. ఒక బహుళజాతి కంపెనీ (ఎంఎన్‌సీ) ఇలాంటి పిటిషన్ దాఖలు చేస్తుందని ఊహించలేం. ఈ పిటిషన్‌ను మేము డిస్మిస్ చేస్తున్నాం' అని వొడాఫోన్ ఐడియాకు సుతిమెత్తగా చీవాట్లు పెట్టింది. అయితే ఈ పిటిషన్ విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఆర్థిక కష్టాల్లో ఉన్న టెల్కోలను ఆదుకునేందుకు ప్రభుత్వం ముందుకు వస్తే తాము అడ్డురామని వొడాఫోన్ కంపెనీ తరఫున వాదించిన సీనియర్ లాయర్ ముకుల్ రోహత్గికి ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రభుత్వానికి ఆదుకోవాలని ఉన్నా ఏజీఆర్ బకాయిలపై 2021 జూలైలో సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు అందుకు అడ్డంకిగా ఉందని రోహత్గి ధర్మాసనానికి చెప్పారు. దాంతో ధర్మాసనం ఈ విషయంపై స్పష్టతనిచ్చింది. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో ప్రభుత్వం వొడాఫోన్ ఐడియాను ఆదుకునేందుకు కొత్త చర్యలు ఏమైనా తీసుకునే అవకాశం ఉందనే ఆశలు చిగురిస్తున్నాయి.



# ఆర్సీబీ, సన్‌రైజర్స్ మ్యాచ్ వేదిక మార్పు

ప్లే ఆఫ్స్ చేరిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కు పెద్ద షాక్. మే 23న చిన్నస్వామి స్టేడియంలో జరగాల్సిన మ్యాచ్‌ను బీసీసీఐ లక్నోకు తరలించింది. ఆతిథ్య రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఆ రోజు సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో తలపడాల్సింది. అయితే.. వరుణుడి ముప్పు పొంచి ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకుంది. దాంతో, బెంగళూరు అభిమానులు ఒకింత ఆందోళన చెందుతున్నారు. 'అయ్యో.. సొంతగడ్డపై తమ జట్టు ఆటను చూడాలేకపోతున్నా'మని వాపోతున్నారు. షెడ్యూల్ ప్రకారం మే 23న ఆర్సీబీ, ఆరెంజ్ ఆర్మీ జట్లు చిన్నస్వామిలో తలపడాల్సింది. ఇప్పటికే బెంగళూరు అభిమానులు టికెట్లు కొనుకున్నారు కూడా. అయితే.. ఐపీఎల్ పునరుద్ధరణ తర్వాత మే 17న జరిగాల్సిన తొలి మ్యాచ్ రద్దు అయిన విషయం తెలిసిందే. వర్షం కారణంగా టాస్ కూడా వేయకుండానే మ్యాచ్‌ను సస్పెండ్ చేస్తున్నట్టు రిఫరీలు తెలిపారు. దాంతో, ప్లే ఆఫ్స్ రేసులో ఉన్న కోల్‌కతా నైట్ రైడర్స్ దిగాలుగా టోర్నీ నుంచి నిష్క్రమించింది. కాబట్టి.. లీగ్ దశలో మరొక మ్యాచ్ వర్షార్పణం కావొద్దనే ఉద్దేశంతో బీసీసీఐ లక్నోలోని అటల్ బిహార్ వాజ్‌పేయి మైదానంను ఎంపిక చేసింది. ఇప్పటికే ప్లే ఆఫ్స్ చేరుకున్న రజత్ పాటిదార్ బృందం.. విజయంతో నాకౌట్ పోరుకు వెళ్లాలనే పట్టుదలతో ఉంది. మరోవైపు.. అభిషేక్ శర్మ(59) మెరుపులతో పంత్ సేనకు షాకిచ్చిన ఆరెంజ్ ఆర్మీ.. ఈసారి ఆర్సీబీకి చెక్ పెట్టాలని వ్యూహాలు పన్నుతోంది. .



### ఫైనల్ అహ్మదాబాద్‌లోనే

ఐపీఎల్ 18వ సీజన్ ఫైనల్ వేదికపై నెలకొన్న అనిశ్చితికి తెరపడింది. కొత్త షెడ్యూల్ ప్రకారం జూన్ 3న జరగాల్సిన టైటిల్ పోరుకు ఈడెన్ గార్డెన్ ఆతిథ్యం ఇవ్వనుందనే వార్తలకు భారత క్రికెట్ నియంత్రణ మండలి చెక్ పెట్టింది. వరసగా సమావేశాల అనంతరం చివరకు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం లోనే ఫైనల్ ఆడించాలని తీర్మానించింది. ఈ విషయాన్ని మంగళవారం బీసీసీఐ అధికారికంగా వెల్లడించింది. దాంతో, ఇన్నిరోజులుగా మీడియాలో వస్తున్న ఊహాగానాలకు ఎండ్ కార్డ్ పడినట్లైంది.

## చరిత్ర సృష్టించిన లక్నో ప్లేయర్లు.. ఐపీఎల్‌లో ఇలా జరగడం? ఇదే తొలిసారి..!


ఐపీఎల్‌లో లక్నో సూపర్ జెయింట్స్ ప్లేయర్లు సరికొత్త అధ్యాయాన్ని లిఖించారు. లీగ్‌లో మునుపెన్నడూ జరగని విధంగా ఈ సీజన్‌లో లక్నోకు చెందిన ముగ్గురు విదేశీ ఆటగాళ్లు 400 పరుగుల మార్కును దాటారు. 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో ఓ సీజన్‌లో ఒకే ఫ్రాంచైజీకి చెందిన ముగ్గురు విదేశీ ఆటగాళ్లు 400 పరుగుల మార్కును దాటడం ఇదే మొదటిసారి. నిన్న (మే 19) సన్‌రైజర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో లక్నో బ్యాటింగ్ త్రయం ఎయిడెన్ మార్క్రమ్, మిచెల్ మార్ష్, నికోలస్ పూరన్ ఈ ఘనత సాధించింది. సీజన్ ప్రారంభం నుంచి భీకర ఫామ్‌లో ఉన్న ఈ ముగ్గురు సన్‌రైజర్స్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ సత్తా చాటారు. ఈ మ్యాచ్ టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో.. మార్ష్ (61), మార్క్రమ్ (61), పూరన్ (45) సత్తా చాటడంతో నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 205 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌కు ముందే పూరన్ 400 పరుగులు పూర్తి చేయగా.. మార్క్రమ్, మార్ష్ ఈ మ్యాచ్‌లో 400 పరుగుల మైలురాయిని తాకారు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు 12 మ్యాచ్‌లు ఆడిన పూరన్ నాలుగు అర్ధ సెంచరీల సాయంతో 455 పరుగులు చేయగా.. మార్ష్ 11 మ్యాచ్‌ల్లో ఐదు అర్ధ సెంచరీల సాయంతో



443 పరుగులు.. మార్క్రమ్ 12 మ్యాచ్‌ల్లో ఐదు అర్ధ సెంచరీల సాయంతో 409 పరుగులు చేశారు. ఈ సీజన్ లీడింగ్ రన్ స్కోరర్ల జాబితాలో పూరన్ 9, మార్ష్ 10, మార్క్రమ్ 12 స్థానాల్లో ఉన్నారు. ఈ సీజన్‌లో ముగ్గురు విదేశీ బ్యాటర్లు అత్యుత్తమ ఫామ్‌లో ఉన్నా లక్నో ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించలేకపోవడం సోచనీయం. నిన్న సన్‌రైజర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో పూరన్, మార్ష్, మార్క్రమ్ సత్తా చాటినా లక్నో గెలవలేకపోయింది. ఈ మ్యాచ్‌లో ఓటమితో లక్నో ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. ఈ సీజన్‌లో లక్నో తరఫున ఈ ముగ్గురు మినహా బ్యాటింగ్‌లో ఎవ్వరూ రాణించలేదు.

## స్పోర్ట్స్

### ముంబై ఇండియన్స్‌లోకి బెయిర్‌స్టో.. మరో ఇద్దరు కూడా..!



జాతీయ జట్టు విధుల కారణంగా ప్లే ఆఫ్స్‌కు దూరం కానున్న ర్యాన్ రికెల్టన్ (సౌతాఫ్రికా), కార్బిన్ బాష్ (సౌతాఫ్రికా), విల్ జాక్స్ (ఇంగ్లండ్) స్థానాలను ముంబై ఇండియన్స్ మరో ముగ్గురితో భర్తీ చేసుకుంది. విల్ జాక్స్‌కు ప్రత్యా?మ్నాయంగా జానీ బెయిర్‌స్టో (ఇంగ్లండ్), ర్యాన్ రికెల్టన్‌కు ప్రత్యామ్నాయంగా రిచర్డ్ గ్లీసన్ (ఇంగ్లండ్), కార్బిన్ బాష్‌కు ప్రత్యామ్నాయంగా చరిత్ అసలంకను (శ్రీలంక) జట్టులోకి తీసుకుంది. వీరు ముగ్గురు ఒకవేళ ?ముంబై ఇండియన్స్ ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధిస్తే అందుబాటులో ఉంటారు. లీగ్ చివరి మ్యాచ్ వరకు జాక్స్, రికెల్టన్, బాష్ అందుబాటులో ఉంటారు. బెయిర్‌స్టోను ముంబై యాజమాన్యం రూ.5.25 కోట్లకు సొంతం చేసుకుంది. గ్లీసన్‌ను రూ. కోటికి, అసలంకను రూ. 75 లక్షలకు దక్కించుకుంది. ఇదిలా ఉంటే, ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో ఇప్పటికే మూడు ప్లే ఆఫ్స్ బెర్తులు (గుజరాత్, ఆర్సీబీ, పంజాబ్) ఖరారయ్యాయి. మిగిలిన ఏకైక బెర్త్ కోసం ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది. ఇరు జట్లు తలో రెండు మ్యాచ్‌లు ఆడాల్సి ఉన్నా, వీరి ప్లే ఆఫ్స్ భవితవ్యం మే 21న జరిగే మ్యాచ్‌తో దాదాపుగా డిసైడైపోతుంది. ఆ రోజు ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగే మ్యాచ్‌లో ఢిల్లీ, ముంబై తలపడనున్నాయి. ఆ మ్యాచ్‌లో ముంబై గెలిస్తే ఇంకో మ్యాచ్‌తో సంబంధం లేకుండా ప్లే ఆఫ్స్ బెర్త్ ఖరారు చేసుకుంటుంది. ఒకవేళ ఆ మ్యాచ్‌లో ఢిల్లీ గెలిచినా ప్లే ఆఫ్స్ బెర్త్ అప్పుడే ఖరారు కాదు. ఆ జట్టు తమ చివరి లీగ్ మ్యాచ్‌లో పంజాబ్‌పై (మే 24) కూడా గెలిస్తేనే ప్లే ఆఫ్స్ బెర్త్ ఖరారవుతుంది. ఒకవేళ ఢిల్లీ.. ముంబైపై గెలిచి, పంజాబ్ చేతిలో ఓడినా ప్లే ఆఫ్స్ బెర్త్‌పై సందిగ్ధత కొనసాగుతుంది. మే 26న జరిగే మ్యాచ్‌లో పంజాబ్‌పై గెలిస్తే ముంబై ప్లే ఆఫ్స్‌కు చేరుతుంది. ఒకవేళ ముంబై ఆ మ్యాచ్‌లో కూడా ఓడితే లీగ్ నుంచి నిష్క్రమిస్తుంది. కాగా, నిన్నటి మ్యాచ్‌లో సన్‌రైజర్స్ చేతిలో ఓటమితో లక్నో సూపర్ జెయింట్స్ కూడా ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. ఈ సీజన్‌లో ఇదివరకే సీఎస్కే, రాజస్థాన్ రాయల్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, కేకేఆర్ ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించాయి. ఇప్పటికే ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించిన గుజరాత్, ఆర్సీబీ, పంజాబ్ లీగ్ దశలో తలో రెండు మ్యాచ్‌లు ఆడాల్సి ఉండగా.. ఈ మ్యాచ్‌ల్లో జయాపజాలు టాప్-2 బెర్త్‌లను డిసైడ్ చేస్తాయి. లీగ్ మ్యాచ్‌లు పూర్తయ్యే సరికి టాప్-2 పోజిషన్స్‌లో ఉండే జట్లకు ప్లే ఆఫ్స్‌లో ఓ మ్యాచ్ ఓడినా మరో అవకాశం ఉంటుంది. మూడు, నాలుగు స్థానాల్లో నిలిచే జట్లకు ఆ అవకాశం ఉండదు. ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఓడే జట్టు లీగ్ నుంచి నిష్క్రమిస్తుంది.